ఆంధ్రప్రదేశ్‌లో పన్నులభారం

శాసనసభచర్చలు-సూచనలు

ఆంధ్రప్రదేశ్ 1962-63బడ్జెటు, మూలధనపు మిగులు బడ్జెటు అయితే, రెవెన్యూ పద్దులు బడ్జెటు ఖాతాలు కలిపి చూస్తే 10 కోట్ల రూపాయలు లోటు బడ్జెట్ అని ఆర్థిక మంత్రిగారు ఉపన్యాసమే చెప్పుకున్నారు. లోటు పూడ్చాలంటే పన్నులు వెయ్యాలి. అసలు బడ్జెట్‌కు మరో పేరు పన్నులు అని ఆర్థిక మంత్రిగారే ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నిర్వచించారు.

275 కోట్ల రూపాయల పన్నులు విధించిన మొరార్జీ బడ్జెట్ సిద్ధాంతంగా నడుస్తూ, మన ఆర్థికమంత్రి కూడా అమ్ముకంపన్ను పెంచుతూ ఒక బిల్లు ప్రవేశపెట్టారు.

ఇతర పట్టణాల్లో రిజిస్ట్రేషన్ పేరుతో మునిసిపాలిటీలలో ఇళ్ళ పన్నులు పెంచారు. ఒక సభ్యుడుదహరించినట్లు, గుంతకల్లులో అర్థ సంవత్సరంలో ఆరు రూపాయలు చెల్లిస్తున్న ఒక అసామిని 86 రూపాయలు చెల్లించమన్నారు. అంటే ఆరు రెట్లు పెరుగుదల అన్నమాట.

పట్టణాల్లో 10 వేల జనాభాగల గ్రామంకూడా ఈ లెక్కలోకి వస్తున్నది. వ్యవసాయేతర పనులకువినియోగించే భూమిపై పన్నును సూచిస్తూ మరో బిల్లును రెవెన్యూ శాఖా మంత్రి ప్రతిపాదించారు.

గత సంవత్సరమే ప్రతిరైతుకుగుర్లు పైగా ఖర్చులే పదికోట్ల రూపాయల అదనపుపన్నుకు బరువు పెట్టిన వేళాయె. ఇత రాష్ట్రాలలోని రెవెన్యూ వనూళ్ళరలోపోల్చిచూస్తే మన రైతాంగం తలకు మించిన భారం వేస్తున్నట్టు అర్థమవుతుంది.

ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వపు మొత్తం ఆదాయంలో భూమిపన్ను 24 శాతం మాత్రమే వుండగా, మన రాష్ట్రంలో అది 27.3 శాతం వుంది.

	(కోట్ల రూపాయలలో) 1960-61	1962-63
అస్సాం	2.77	2.98
ఆంధ్ర	9.80	10.10
బీహారు	8.76	9.93
గుజరాత్	4.39	4.25
మద్రాసు	4.98	4.46
మహారాష్ట్ర	8.77	7.60

ఆంధ్రలో 10.10 కోట్లనుండి వారాశాత్తూగా 17 కోట్లకు పెరిగిపోయింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వం 8.4 కోట్ల రూపాయల భూమిశిస్తు 63-64 వచ్చేసరికి 14 కోట్ల రూపాయలై కూర్చుంది.

అలాగే, ఏ అమ్మకం పన్నుయితే పెంచదల్చుకున్నారో, ఆ అమ్మకం, పన్ను 1954-55 కు పోటీమధ్య సుమారుగా 4 రెట్లు పెరిగింది.

ఈ పన్నులు ఏ నిష్పత్తిలో పెరుగుతున్నాయో అదే నిష్పత్తిలో ధనికులు మీద పన్నులు తగ్గిస్తున్నారు. దానికి రోడు పన్నులు ఎగవేయడం ఎక్కువ. బరువు అంతా తక్కువ ఆదాయాలవారిమీదనే పడుతోంది.

దానికి జవాబుగా మంత్రులు అభివృద్ధి ప్రణాళికలకు ఆర్థిక వనరులు కావాలి కాబట్టి పన్నులు వేస్తున్నామనే పాతపాటే పాడారు.

మన రాష్ట్రంలో వేస్తున్న పన్నులను ఎగవేయకుండా, బకాయిలు పడకుండా వసూలుచేస్తే నే మనకు కోట్ల రూపాయల ఆర్థిక వనరులు చేకూర్చుకొనగలం. 5 కోట్ల రూపాయల భూమిశిస్తు బకాయిలు, సుమారుగా ఆదే మోతాదులో ఎక్సైజు బకాయిలు, ఇతర పన్నుల బకాయి లున్నాయని ప్రభుత్వ లెక్కలే సూచిస్తున్నాయి.

ఆస్తుల విలువ తక్కువ చూపించి రిజిస్ట్రేషన్ చేయటం మూలంగా కొన్ని లక్షల రూపాయలు ఆదాయం ఎగవేత జరుగుతుందని, అధికారులాచీలూ మూలంగా, లంచగొండితనం వల్లకూడా వేసిన పన్ను ఎగవేత జరుగుతుందని ఆరోపణలు వచ్చాయి.

పరిపాలనా వ్యవస్థలో జరుగుతున్న దుబారా అందరికీ పరిచితమే.

జమీందారులకు నష్ట పరిహారం చెల్లింపు వాయిదా చేయవచ్చునని, ప్రభుత్వం తన స్వంత భవనాలు ఎవరికో అద్దెకిచ్చి, తాను అద్దె ఇళ్ళలో ప్రభుత్వ కార్యాలయాలు పెట్టు 'ని లక్షల రూపాయల సుమ్మరించే దాని కన్నా ఆ స్వంత భవనాల్లోనే కార్యాలయాలు పెట్టుకొంటే ఆ సొమ్ము పొదుపు చేయవచ్చునని, అలాగే అధికారుల, మంత్రుల, ఎమ్.ఎల్.ఏ.ల ప్రయాణాల భత్యాలకోసం ఖర్చు పెనే కోటి రూపాయల్లోపొదుపు చేయవచ్చునని (1961-62లో రు. 1,64,18, 29 =47శాతం చేశారు. ఇది ఎన్నికల సంరంభం సంవత్సరం అని కూడా గుర్తుంచుకోండి) ఇలా శాసనసభ్యులు అనేకసూచనలు చేశారు.

ఇవన్నీ చెవిటివానిముందు శంఖం పూదినట్లే అయింది. ప్రతి సంవత్సరం సభ్యులు అవే సూచనలు, ప్రభుత్వం అదేజవాబుచెప్పటం మామూలయింది. ఈ పరిస్థితులను పరిశీలించిమీరగలే అన్ని ప్రతిపక్షాలు గత నవంబరులో ఒక ఉద్యమాన్ని నడపనిశ్చయించాయి కాని దేశంలో ఏర్పడిన అశాంతర పరిస్థితులవల్ల ఆ ఉద్యమం వాయిదా వేసుకోవాలి వచ్చింది. కాని మరదృష్టకరమైన విషయమేమంటే, ప్రభుత్వం మాత్రం ఈ ఆర్థికసమస్య పరిస్థితిని అదనుగా తీసుకొని ప్రజలపై మరింత భారాన్ని వేసి, దేశరక్షణకు, అధికోత్పత్తికి ఉత్సాహంగా పడుముల బిగించి పనిచేయటానికి వీలులేకుండా చేసింది.

(వి. వి.)

చంద్రగ్రహరాకెట్-లూనా-4

లూనా - 4 ద్వారా చంద్రమండల పరిశోధనకు జరిపిన ప్రయోగం విజయవంతమైనట్లు సోవియట్ శాస్త్రవేత్తలు మొన్న ప్రకటించారు. ఈ సందర్భంలో ఈ ప్రయోగంద్వారా సాధించదలచిన దేమిటో ఈ వ్యాసం తెలియజేస్తుంది.

లూనా-4 అనేదమరొక చంద్రగ్రహ రాకెట్. ఈ నెల 2వ తేదీన బయలుదేరి 6వ తేదీన చంద్రలోకం దాటివెళ్ళింది. ఇదివరకటి రాకెట్లు జరిపిన చంద్రగ్రహ పరిశీలనలను ఇది మరింతగా కొనసాగిస్తుంది.

1961 లో శుక్రగ్రహ రాకెట్, 1962లో అంగారక గ్రహ రాకెట్-1 పంపబడిన విధంగానే లూనా-4 ను కూడా పంపారు. మధ్యలో ఒక క్షణ్యలోకి ఒక భారీ ఉపగ్రహం ప్రవేశపెట్టారు. క్షణ్యలో ఒక అనుకూల స్థితిని చేరుకున్నాక అది ఒక ఆటోమేటిక్ కేంద్రంతో కూడిన ఒక రాకెట్‌ను చంద్ర గ్రహం వైపుకు వదిలిపెట్టింది.

ఈ రాకెట్ అనుకున్న ప్రక్ష్యపథంలోనికి దరిదాపులలో ఎగురవేయడం ఒక ఘనవిజయమని చెప్పాలి. అయితే ఇదొక్కటే చంద్రలోకయాత్ర విజయానికి హామీకాదు. రేంజర్ - 4, రేంజర్ - 5 అనే అమెరికన్ చంద్ర గ్రహరాకెట్ లుకూడా అనుకున్నక్ష్యలకుదరిదాపులోనికి పంపబడ్డాయి కదా! అయినా వాటితో సంబంధం తెగిపోయింది, కాబట్టి అవి నిర్దిష్ట పరిశోధనా కృషిని సాగించలేకపోయాయి. అయితే ఇంతవరకు లూనా - 4 లోని వైజ్ఞానిక పరికరాలు బాగా పనిచేస్తున్నాయి. వాటితో సంబంధం నెరపుకోవడం జరుగుతూంది. అంటే అగి నిర్దిష్ట పరిశోధనా కృషిని పూర్తి చేసే అవకాశం వున్నదన్నమాట.

సోవియట్ రాకెట్ చంద్రగ్రహం వైపుకు మూడున్నర రోజులు ప్రయాణిస్తుంది. దారిలో ముఖ్యమైన పరిశీలనలు జరుపుతుంది. అయితే అది చంద్రగ్రహ మండలాన్ని చేరుకున్నాక ప్రధానమైన పరిశోధన ప్రారంభ మవుతుంది.

మానవుని చంద్రలోక యాత్రకై జరిగే ప్రయత్నాలలో లూనా-4 ప్రయాణం ఒక ముఖ్యమైన సోపానం. మానవుని చంద్రలోక యాత్రా సన్నాహాలకు అవసరమైన సమాచారాన్ని సేకరించి పంపడం ఈ రాకెట్ పని. అది చంద్రగ్రహోపరితలాన్ని గురించి కొన్ని వివరాలు తెలియజేయ వలసి వుంది. అక్కడ రోదసీ నౌక దిగే టప్పుడు దానిని పాడు చేయగల రాళ్ళుండున్నాయా? లేక రోదసీ నౌక కూరుకు పోవడానికి వీలుగా మంద మైన ధూళిపొర వున్నదా? అక్కడ "చంద్రగ్రహ కంపములు" ప్రమాదమున్నదా? కదులుతున్న చంద్రగ్రహోపరితలంపై వెళ్ళి దిగజాలము కదా. ఇక, రోదసీకిరణ ప్రసారణ నుండీ, ఉల్కలనుండీ చంద్రగ్రహాన్ని పరిరక్షించేటువంటి వాతావరణం ఏదీ దానిచుట్టూలేదు; కాబట్టి నిత్యం ఉల్కాప్రవాహాల తాకిడి ప్రమాదమెంతవరకున్నదో కనుగొనడం అవసరం.

మానవుడు చంద్రగ్రహంపై అడుగు పెట్టేముందు, వైజ్ఞానిక పరికరాలు, ప్రకంపనలగురించి, ఉల్కాపాతాల గురించి, విశ్వకిరణ ప్రసరణ గురించి సమాచారం సేకరించాలి. గ్రహోపరితలం సమూనాలు తీసుకోవాలి. ఇలాగే ఇంకా అనేక పనులు చేయాలి. అయితే ఎంత ఉత్తమపరికరాలైనప్పటికీ మానవ నేత్రంలాగ పని చేయలేవుకదా! కాబట్టి లూనా - 4 చంద్రగ్రహోపరితలపు ఫోటోగ్రాఫులను భూమిమీదికి పంపే ముఖ్యమైనపని చేయవలసి వుంది. అమెరికన్లు యీ పని చేయాలని మూడు సార్లు ప్రయత్నించి విఫలులయ్యారు. రాకెట్ చంద్రగ్రహంపైదిగి ఫోటోలు తీసి, భూమిమీదికి పంపడం మరింత క్లిష్టమూ, క్లిష్టమూ అయిన పని.

తమతోటి ప్రయత్నంలో అమెరికన్లు కొన్ని ఫోటోలు పంపారంచాయి. నిజమే కాని రేంజర్-1 రాకెట్‌లోని పరికరాలలో లోపాలున్నందువల్ల యీ ఫోటోలు స్పష్టంగా రాలేదు. వాటిలో ఏది ఏమిటో తెలుసుకోవడం కష్టం. రెండవ, మూడవ రేంజర్ రాకెట్లు ఫోటోలుంపే ప్రయత్నమైనా చేయలేదు. ఎందుకంటే వాటిలోని పరికరాలు పని చేయడం మానేశాయి.

కాబట్టి చంద్రగ్రహం భూమికి సమాంతరంగా వున్నప్పటికీ దాని రహస్యాలు కొన్ని తెలియకుండా వున్నాయి. వాటిని తెలుసుకోవడం చాలాముఖ్యం. ఈ లక్ష్యసాధనకు లూనా-4 చాలదోహదం చేయగలదని నమ్మకం.

చంద్రుణ్ణి గురించి మనకు తెలిసిన సమాచారం

చంద్రుడు భూమికి సగటు ఉపగ్రహం. సగటున భూమికి 3 84,400 కిలోమీటర్ల దూరంలో (కేవలం మీటరు అంటే సుమారు ఫర్లాంగులు) చంద్రుడు ఉంటాడు. ఒకొక్కప్పుడు సమయంలో ఈ దూరం 3,54,000 నుండి 4,06,000 కిలోమీటర్ల దాకా వుంటుంది.

* * *

చంద్రుని వ్యాసరేఖ 3 476 కిలోమీటర్లు. అంటే భూగ్రహం వ్యాసరేఖలో నాల్గవవంతు ఉంది దీని విస్తీర్ణం భూమి విస్తీర్ణంలో 14 వ వంతు అంటే దాదాపు ఆసియా ఖండమంత వుంది.

* * *

చంద్రుని ఘనపరిమాణం భూమిలో 50 వ వంతు, పరిమాణం (మాస్) భూమిలో 81 వ వంతు ఉంటుంది. చంద్రమండలంలో సగటు సాంద్రత క్యూబిక్ సెంటీమీటరికు 3.3 గ్రాములు. అంటే భూమి సగటు సాంద్రతలో 60 శాతం అన్నమాట.

* * *

చంద్రుని ఆకర్షణ శక్తి భూమి ఆకర్షణశక్తిలో 6వ వంతు ఉంటుంది. చంద్ర మండలంలో సగటు బరువుగల మనుషుడు 10 లేక 12 కిలోగ్రాములు (సుమారు 22నుండి 26 పౌండులకుమాత్రమే బరువు వుంటాడు. భూమిమీద 60 కి చంద్రమండలం పైన 6 రెట్లకు పైగా ఎక్కువ దూకగలడు. తక్కువ ఆకర్షణ శక్తి మూలంగా, చంద్రుని పై ఏదైనా భవనం ముక్కందు నిర్మించడం సులభం అవుతుంది. ఎందువల్లనంటే, భవనం మోసే బరువు భూమిపైకంటే చంద్రునిపైన ఆరు రెట్లు తక్కువ ఉంటుంది.

* * *

చంద్రుడు తన ఇరుసుచుట్టూ తిరగడానికి, భూమిచుట్టూ తిరగడానికి 27¼ రోజులు పడుతుంది. అందుచేత ఆ మండలంలో సగం మాత్రమే మనం చూడగల్గుతాం.

* * *

చంద్రునిలో వాతావరణం, నీరూ లేవు. మన అలవాటుకొద్దీ "సముద్రాలు" "మహాసముద్రాలు" అక్కడ వున్నట్లు మాటాడుతాం. 17వ శతాబ్దపు శాస్త్రజ్ఞులు మొదట్లో వ్రాసారు. చంద్రుడు అగ్నిమయమని భావించేశారు.

వారు ఊహించిన వే ఈ సముద్రాలూ, మహాసముద్రాలూ. కాని చంద్రమండలం ఉపరితల భాగం గురించి వారికేమీ తెలియదు.

* * *

చంద్ర మండలం పైన ఉండే ఆకాశం, "ఎండ రోజున" పూర్తిగా నీటిగా ఉంటుంది. కారణం అక్కడ వాతావరణం లేకుండుటయే ఆకాశం ఎప్పుడూ శాంతిమయమైన నక్షత్రాలతో నిండి వుంటుంది. అయితే, ఆ నక్షత్రాలు మిసుకుమిసుకుమనవు. అంతర్గ్రహాలూ (భూమికుమ చంద్రమండలం పైన, సూర్యుడుండలలో చూచేనక్షత్ర సముదాయంవంటి నక్షత్ర సముదాయాలు కన్పిస్తాయి. చంద్రునిపై వాతావరణం లేని కారణంగా సంధ్యాకాలం ఉండదు. చంద్రుని దిజ్మండలం (ఒరైజన్) వెనక్కి మూర్యుడు వెళ్ళిపోగానే, గాఢాంధకారం 'చంద్ర నిశి'లో అలుముకొంటుంది.

* * *

సూర్యుని కిరణాలలో 7 వ శాతం మాత్రమే చంద్రుడు ప్రతిబింబించుతాడు; చంద్రునిలో మిక్కిలి చీకటి ప్రాంతాలు 6 శాతం మాత్రం ప్రతిబింబించుతాడు; కాంతివంతమైన ప్రాంతం 15 శాతం మాత్రమే ప్రతిబింబించుతాడు. అందుచేత చంద్రుడు చాలా నల్లగా, చాక్లెట్ లాంటి నల్లరంగుతో ఉంటాడు.

* * *

భూమికంటె చంద్రునిలో అక్షవ్యాసం (రేడియస్) చిన్నది కాబట్టి చంద్రుని ఉపరితలం ఎక్కువవంపుతో ఉంటుంది. చంద్రునిపై దిజ్మండలరేఖ మూడు నీళ్ళకి 2½ కిలోమీటర్లదూరంగా ఉన్నట్లు కనబడుతుంది, కాని భూమిపైన, 5 కిలోమీటర్లదూరాన ఉన్నట్లు కనపడుతుంది.

* * *

చంద్రమండల పదార్థం స్వాంజిలాగా సూక్ష్మరంధ్రాలతో నిండి వుంటుంది లేక విస్తుల చిప్పలాయిలా ఉంటుంది. చంద్రమండల పదార్థం దాదాపు ఒక మీటర్ మందాన ఉంటుంది అని రేడియో ఆస్ట్రానమీ వల్ల తెల్సిన భోట్టా.

* * *

గ్రహణాల సమయంలో చంద్రుని ఉపరితలం ఉష్ణోగ్రత 150 డిగ్రీలకు తగ్గుతుంది, ఇది ఏమి తెలియజేస్తుందంటే, చంద్రమండలం ఉపరితలం ఉష్ణప్రసారం గ్రానైట్‌లో 1000 వ వంతు ఉంటుందని.

* * *

చంద్రుని ఉపరితలపై ఉండే శిఖరాలు 9 కి లోమీటర్ల ఎత్తున ఉంటాయి (దక్షిణధ్రువం ప్రాంతంలో లీబనిట్జ్ ఎర్వతశిఖరం అంత) పెద్ద మధ్యస్థలంలో వ్యాసభాగం 800 కిలోమీటర్లు ఉంటుంది.

* * *

చంద్రుని ఉపరితలం గురించి మొదటివర్ణన జర్మన్ ఖగోళ శాస్త్రజ్ఞులు బీర్, మాదలు 1834 లో తయారు చేసిన ఒక "చార్ట్" (93 సెం. మీటర్ల వ్యాసంగల) లో వుంది.

* * *

చంద్రునికి అవతలి వైపు ఫోటోలను మొదటి సారిగా 1959 అక్టోబరు 7 న సోవియట్ అంతర్గ్రహ ఆటోమాటిక్ స్టేషన్ తీసింది. దానిని బట్టి "మన వైపుండే" చంద్రునిలో "సముద్రాలు" "మహా సముద్రాలు" ఉన్నాయి. దాగి యున్న ప్రాంతం ఎక్కువ పర్వతమయం.

* * *

చంద్రుని ఉపరితలంపై 32000 గుర్తులు నిర్ణయింపబడ్డాయి. ఇంకా 2,00,000 వరకు నిర్ణయించవలసి యుంది. చంద్రమండలపు పటాల్ని కిలోమీటర్ లో పురకూ ఖచ్చితంగా తయారు చేయవచ్చు.

* * *

చంద్రుని అవతలివైపు అట్లాసును 1960 లో తయారు చేశారు. 19.9 అక్టోబరు 7వ సోవియట్ అంతర్గ్రహ స్టేషన్ తీసిన ఫోటోలవల్ల 498 భాగాలు ఈ అట్లాసులో వర్ణింపబడ్డాయి. ఇందులో దాదాపు 100, భూమిమీద చూడవీలైన అర్థగోళానికి సంబంధించిన వాటిని వర్ణించాయి.

* * *

1958 నవంబరు 8వ తేదీన సోవియట్ ఖగోళ శాస్త్రజ్ఞులు నికోలై కొజ్యెరెవ్ చంద్రునిపై గ్యాసులు (బిజ్జల్ల తన్నుకు వస్తున్నాయి నీ, దొన్నె ఆకారంలోవుండే అల్బాక్ పర్వత కేంద్ర శిఖరంవద్ద ఇవి బ్రద్దలయినట్టు కనుగొన్నారు.

ఈ గ్యాసులలో బొగ్గు అణువులు ఉన్నట్లు కనుగొన్నారు. దొన్నె ఆకారంగల ఈ శిఖరభాగం 120 కిలోమీటర్ల వ్యాసం ఉంది. దానిలోని కేంద్ర శిఖరం 1400 మీటర్లుఉంటుంది.

అరిస్టార్కస్ శిఖరంనుండి ఉదకని అణువు తప్పించుకు పోయినట్లు కొజ్యెరెవ్ ఇటీవల కనిపెట్టాడు.

* * *

సోవియట్ ప్రభుత్వ చిహ్నాన్ని 1959 సెప్టెంబరు 14 వ తేదీన రాకెట్ ద్వారా పంపారు. అది చంద్రుని వర్ష సముద్ర ప్రాంతంలో ఉంది.

(మాస్కోన్యూస్ నుండి)

సోవియటులో 107,000,000 మందికి టెలివిజన్ సౌకర్యం

సోవియట్‌లో 10 కోట్ల 70 లక్షల మందికి అంటే జనాభాలో సగం మందికి టెలివిజన్ వుంది. 250 కి పైగా కేంద్రాలద్వారా, 123 స్టేషన్ల ద్వారా టెలివిజన్ ఇప్పుడు ప్రసారం చేస్తున్నారు. ఇంకా 50 పెద్ద టి. వి. స్టేషన్ల నిర్మాణంలో ఉన్నాయి.

చౌకగా కుట్టుమెషిన్లు

సోవియట్‌లో కుట్టుమెషిన్ల ధర గతమున 16 శాతం తగ్గించబడింది.

65 టన్నుల ట్రక్కు

మిన్స్క్ మోటారు వర్క్స్ 65 టన్నుల ట్రక్కును తయారు చేస్తున్నది. ఇండ్ల నిర్మాణం, గనుల పరిశ్రమలలో దీనిని ఉపయోగించుతారు.

60 లక్షలు అమ్ముడుపోయే బాలల దినపత్రిక

సోవియట్ బాలల దినపత్రిక "పయనీర్ ప్రావ్దా" 60 లక్షల కాపీలు అమ్ముడుపోతున్నాయి.

కైలాసపదవి

శ్రీ రావెళ్ళ వెంకటామారావు

శివుడు మనదేవుడే
చిప్పచేగొన్నాడు
తిరకాసుయేలరా!
తిరపమే మేలురా!
ముక్కంటి పులితోలు
ముడుచుకొని తిరుగాడ
వసనముల కోసమై
వంత మనకేలరా!
కాలకాలుడు వల్ల
కాటి కాపురముండ
ఇంటి కోసమ్మింత
యిరకాట మేలరా!
ఎద్దువాహన మెక్కి
ఏగునట జడధారి
మోటూరు పొగబండ్ల
మోజు ఇంకేలరా!
కైలాస పదవి గన
మై ప్రాణ మేలరా!
ఉత్త కాయంబిద్ధి
చెత్తయని నమ్మరా!
పన్నులవి భారమని
యెన్నగా వేలరా
ప్రతిమనిని పరమేసు
గతి నుంట మిన్నరా!
విష్ణుభోగావృతులు
శిష్టనాయక తతులు
బడుగులా పసుపతులు
బహుళ జన సంతతులు
బూది గణముల మేటి
పూత పాలనలోన
భరత జాతికి దొరుకు
పరమ కైవల్యమ్ము!

నీలాటి రేవునుండి

— శ్రీ కె. కాలయ్య

వినోదాంధ్ర

కథానిక

స్వభావ - - స్వరూపాలు

ఏళ్ళో పాధ్యాయుడు-ఎన్నభైరూపాయల జీతం. ఆయనకు సంతానం - వెనకే యెనిమిదిమంది కుటుంబం ఇరవై మైళ్ళ దూరానికి ట్రాన్స్‌ఫర్. అప్పులు లేవనలేం గానీ, ఆస్తీ, యితరత్రా ఆదాయమూలేదని ధర్మానీవ దబ్బేసి చెప్పాయి.

ఇది ఎమ్ వి. ఆర్. మూర్తి జీవితానికి స్కెచ్. అతని పరిస్థితి చూచి, అయ్యవారే (సంవత్సరం కూడా నిండని) ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించిన, సుబ్బారావు, "ఎమ్ అంటే, యెల్లప్పుడూ, 'వి' అంటే, విచారంలో కూడు న్నూ, 'ఆర్' అంటే, ఆకలుగల పిల్లలతో బాధపడుచున్న, 'మూర్తి' అంటే మూర్ఖిభవించిన శోకం" అని పరిహాసమాడ్డాడు. మేడపరపు వెంకటరమణమూర్తి తన పల్చటి పెదవులతో పన్నుగానన్నాడు.

"ఏడేసిన్నట్లేవుంది, నీదండాన్యయం" అంటాడు.

ఆరోజు సెంటరు కాపురానికొంతమంది ఉపాధ్యాయులు "పాపం! మూర్తిగారికి బదిలీ అయిందట. పసుపాయంలేని గ్రామం పిల్లలుకలవాడు." "బదిలీ అంటే మామూలు బదిలీయా! పనిష్ మెంటు. ఆ బి. డి. ఓ. గాడికి ప్రాధాన్యంలేదూ. కాస్తంత పింపతీ అయినా మూ లేదు" అన్నారు

మరికొంతమంది కొయ్యవాళ్ళంపాపే అయ్యవాళ్లు 'ఆయనకి అంతా తెలుసు లెండుకు! బి. డి. ఓ. గాడు తిట్టినా తిరగబడతాడా! ఇంట్లో కళగలమోత, బయట పల్కకిమాత్ర. ఇట్లాంటివాళ్ళకు యిదేగతి పడుతుందిలే, పైగా ఉపాధ్యాయుడు, ఒక సంఘనుడు. బయట్లో రాడు సంఘ సంస్కర్త. పాపం వీరేశలింగం పంతులుగారా ధన్యత రైతులందరూ దాదాపుకున్నాడు."

"బాగా చెప్పేరు గోపేష్టాయా! నాకు తెలియకుంటాన్నా గదా; మేష్టర్లకు సంగాలెందుకండీ? మనమేం, అసెంబ్లీలో కొట్టాలా, ఎవర్నో నాలుగు పుడ్డంచాలా? ఏరో రామా, క్రిష్ణా అంటూ ఉద్యోగం దేసుకొని, ఇచ్చిందే సంతోషమని పుచ్చుకొని, యింత గొంజి తాగకుండా, యిదేం విపరీతమండీ?"

"అవునండి, ముందొకమాట పనిమ్మెంటు తిన్నాడుగదా, బుద్ధుండొద్దటుండి, మరొక్కసారిలా అయితే, ఆడపిల్లల్ని, పెళ్ళాన్ని గంగలో త్రోయాల్సిందే."

ఇలా హాసిపోయింది చర్చ. కానీ మూర్తి మనసు, యీ చర్చ లన్నిటికీ అతీతంగా వుంది. అతని మేన, యీ అసంతృప్తి, అభివృద్ధి నిరోధక, ప్రజాస్వామిక వర్గంగురించి ఆలోచిస్తున్నది.

గతంలో, యిప్పటిమాదిరిగానే పనిష్మెంటు చెప్పి బదిలీచేశారు. ఆ రోజు తనమీద చర్చలు యింతకంటె క్రూరంగా, దయలేకుండా జరిగాయి. ఎన్నో మరెన్నో కల్పించుకున్నారు. కాని జాన్సి యే ఒక్కయక్షరమూ గుర్తించలేదు.

ఇల్లా, ఆలోచించుకుంటూ, అతని మనసు, కాలపు స్థక పుటల్ని తిరగవేసుకుంటూ, గతానికి పోయింది.

అది తన మూతన ఉద్యోగ ప్రవేశపు దినాలు. అందం, అనురాగంతో, నవ వికసిత కుసుమంలా వున్న భార్య, పిల్లలు, అప్పులులేని రోజులు. ఇద్దరే! నెలానెలా జీతం. పల్లెటూరి జీవితం. ఆనంద ప్రదమైన రోజులు. జిల్లాబోర్డు రోజులైనప్పటికీ జీతాలు సక్రమంగానే అందుకుంటేవి.

ఒక సుప్రభాతాన, జిల్లాబోర్డు మెంబరు, రాఘవులు స్వయంగా తన యింటిని పావనంచేశాడు. గౌరవంగా కూర్చుండజేసి, విషయం అడిగితే.

"గోజా మధ్యాహ్నం, వారి యింటికెళ్ళి అమ్మాయి లలితకు ట్యూషను చెప్పి, కాస్త జ్ఞానం కలగజేసే పుణ్యం కట్టుకో" మన్నాడు.

పరేశ పెద్దవాడు, అంతగా ప్రాధేయపడుకొంటే, కట్టుకోకుండా పోవడం పాపం కాకపోయినా, కోపం తప్పకుండావస్తుందని, అంగీకరించాడు.

నాటినుండి, దినక్రమంలో, రాఘవులుగారింటికి వెళ్ళడం ఒకభాగంగా మారిపోయింది.

అతని గృహం. తప్పు తప్పు, గృహం అనడంకంటె భవనం అనడం సబబు. అతని భవనం చాలా పెద్దది. ముందర ప్రహారీ, విజయనగరం వారి కోటగోడలా, చాలా యెత్తుగా వుంటుంది. లోపల, వివిధజాతులకు చెందిన పూలమొక్కలు నిత్యం పుష్పించివుంటాయి. గ్రామంలో చాలామంది పాలికాపులు వెట్టికి వెళ్ళి నిత్యం ఆ తోట బాగోగులు చూస్తూ వుంటారు. వరండాలో విలువైన ఫర్నిచరు. ద్వారాలకు మేలురకపు కర్టెన్లు. చాలా అందంగా వుండి, చూపరులకు గురజాడవారు చెప్పినట్లు "కాత్తపాతల మేలుకలయికి" లా వుంటుంది.

రాఘవులు మొదటి భార్యకుమార్తె లలిత, లలిత పుట్టినప్పుడే తల్లినికోల్పోయింది. తరవాత రాఘవులు యేకపత్నీ వ్రతదీక్ష కొనసాగిస్తూనన్నాడు. వయసు చెల్లిన తనకు రెండో వివాహం వద్దన్నాడు. కాని ఆ మాటలు బంధువర్గానికి రుచించలేదు. ఒకరిద్దరు లోకం మాచిన బొమ్మలు.

"ఆ వచ్చినవాని కిడుపులోనైనా, ఏడుగొండలవాడి చలవల్ల ఒక మగ కాయ కాస్తే నీకు పుత్రమలోకాలు లభిస్తాయి రా. నాయనా, ఇంత పెద్ద ఆస్తి సద్వినియోగం జరుగుతుంది" అని తారకమంత్రం ఉపదేశించారు ఉపదేశ ఫలితంగా, యాభై పడిలోపున్న రాఘవులకు, పద్దెనిమిది సంవత్సరాల, నవవికసిత పరిమళాభరితమైన కుసుమం, కమల లభించింది.

కమల మంచి కళేరపుష్టి గలది. కలవారి అమ్మాయి కాకపోయినప్పటికీ, నాజూగ్గా వుంటుంది. రాఘవుల గృహంలో - తప్పు తప్పు భవనంలో-ప్రవేశించిన తరువాత ఆమె కళేరం క్రొత్తరంగును పులుముకుంది. దట్టమూ, నొక్కులూ గల కేశ సంపద; ఉన్నతములు, బలిష్ఠములు అయిన యౌవనాంగాలు, శరత్ కాల తటాకంలా నిర్మలంగా, స్వచ్ఛంగా వున్న ముఖం, చూపరులకు ఒక విధమయిన ఆశ్చర్యంతో పాటు ఆనందాన్ని కలగజేస్తాయి. అంతా ఇంటికి తగ్గ కోడలు. కాని మొరుసుకి తగ్గ భార్య కావని" అనుకున్నాడు.

లలితకు పాఠాలు బోధిస్తుంటే కమల వచ్చి కూర్చునేది. కళ్ళలోనికి కళ్లుపెట్టి చూసేది. మాట కలపాలనుకునేది. ఇది తెలిసినా, ఆమె మైపైన బంధువర్గానికి రుచించలేదు. ఒకరిద్దరు లోకం మాచిన బొమ్మలు.

"ఇంటి మాస్టారూ! ఆలోచిస్తున్నారు? కూర్చోండి." కమల ప్రశ్నతో పాటు, తర్కాదర చేసింది.

గాభరాపడి పోయాడు. "ఆఁ. ఏం. ఏంలేదు" కుర్చీలో కూర్చున్నాడు.

"ఎందుకు మాస్టారూ! అలా గాభరాపడిపోతారు?" కమల కిలకిలమంది.

"అబ్బే ఏ...ఏంలేదే" సమర్థించుకున్నాడు. కమల తళుకుమని

"దాచలేకు మాస్టారూ! ఆత్మలో వెంకటేశ్వరులు యెవరూ దాయలేరు. ఒకవేళ దాచుకోడానికి ప్రయత్నించినా, అని దాచరు. ఎప్పుడో ఒకప్పుడు దేవో రూపాన బయటపడతాయి. బయటపడకపోతే అసలు కోర్కెలకి విలువంటూ లేకుండా పోతుంది. అందుచేత.....అందుచేత .....మీకొంటి అర్థిస్తున్నాను; భిక్ష పెట్టగలరా?" అంది.

అయిపోయింది. అనుకున్నంతా అయి పోయింది. మాటమార్చ దానికి ప్రయత్నం చేశాడు. "లలిత యేదండీ? కనిపించలేదు? అని కాలబండి తప్పిన ప్రయాణికుడి నవ్వు నవ్వాడు.

"లలిత లేండి మాస్టారు! శాశ్వతాన్నతో కలిసి పొరుగూరుపోయింది. పోనీ, లలితలేకపోతే నాకు దయచేసి చెప్పండి." అని అయోమయంగా లేచి, ప్రక్కను కూర్చుంది. తేరబోయాడు. బలవంతంగా కూర్చుండ జేసింది.

"దాపరికా మెందుకు? చూడండి మాస్టారూ! నా యౌవనం, నా వయసు, వరదల్లో కృష్ణవేణి పొంగి, పోటెత్తి నొరపిడిచేసి, వొడ్డుల్ని లెగ్గొస్తుంది. దీని నొరపిడి నేను భరించలేను. శరీరమంతా తీయని బాధతో మూల్గుతుంది. ఇది పట్టరాని మాస్టారూ!. తేరపోతే, శరీరాన్ని కాకుండా, మనసుని గూడా దహించివేసి, మానవత్వం స్థానే, దానవత్వాన్ని ప్రతిష్ఠిస్తుంది. మీరు యువకులు; నా పరిస్థితి అర్థంచేసుకోగలరను కుంటాను"...ఆమె అలా యే మేమో అంటున్నది.

కళ్లు పచ్చబడ్డాయి. నిత్యం, నియమం తప్పక, ప్రపంచానికి వెలుగునిస్తూ దయకున్న సూర్యుడు, తెగి రాలిపోయినట్టుగా, ప్రపంచంలో, వెలుగునిచ్చే దీపాలన్నీ ఒక్కసారి ఆరిపోయినట్టుగా ఫీలయ్యాడు. అంధకారం ప్రసరించిన, ఆ అనిశ్చల నిముషంలో స్వచ్ఛమైన ప్రేమ మూర్తి, నిర్మలత్వమూ, నిష్కపటత్వమూ నిండిన, సహధర్మచారిణి కనిపించింది. ఆమె దీనవదనంలో నుండి కొన్ని మాటలు వినిపించాయి.

"నాకు అన్యాయం చెయ్యకండి. మిమ్మల్ని నమ్ముకున్నాను. ఒక స్త్రీ పరిస్థితికి జాలిపడి, మిమ్ము నమ్మిన, మరొక స్త్రీ గొంతు నులపకండి. నా విషయం ఆలోచించండి. నేను మిమ్ములను నమ్ముకున్నాను. నమ్మకానికి, అన్యాయం కాదు ప్రతిఫలం. కనికరించండి" అని దీనంగా బ్రతిమాలి నట్టయింది.

కళ్ళం తప్పిపోతున్న శరీరాన్ని అదుపులోనికి తెచ్చుకుంటూ శరీరాన్ని చుట్టేసిన కమలను దూరంగా త్రోసి,

బాలల కథానిక :

ఎవరిచ్చిన డబ్బెక్కువ?

—శ్రీ వాలిచర్ల కృష్ణమూర్తి

ఆనాడు శుక్రవారం. "మాష్టారు క్లాసులో కొస్తుడు వస్తారా"అని విద్యార్థులంతా యెదురు చూస్తున్నారు. పది గంటలయింది. మూడవ గంట కొట్టారు. విద్యార్థులంతా లేచి నిలుచున్నారు. మాష్టారు వచ్చినప్పుడు ప్రవేశించారు. "నమస్తే" అన్న శబ్దంతో పాటు వారి చేతులు సూడా వినయంగా కదిలినై. మాష్టారు తన కుర్చీవద్దకు వెళ్ళి నిలబడి "నమస్తే" కూర్చోండి, అన్నారు. పద్మాసనాలతో విద్యార్థులంతా నిశ్శబ్దంగా పిద్దకు యూర్చారు

"మాష్టారండీ! యీరోజు కుశలప్రశ్నం తుంటిథ చెప్పండి" అన్నాడు రాము నిలబడి.

"అలాగా! ఏదో వినండి. రామాపురం అనే గ్రామం వుంది. ఆ గ్రామం పెద్ద భీమయ్యగారు. సంక్రాంతి పండుగ వెళ్ళింతర్వాత గ్రామస్థులందరూ రచ్చబండవద్ద సమావేశమై, సభ జరిపారు. ఆ సభలో భీమయ్యగారి లా ఉపన్యసించారు :

"పూజ్యులైన గ్రామస్థులారా! చాలా ముఖ్యమైన విషయం మీకు తెలియజేయగోరి మీకు తనవి చేస్తాను. ఈ ఏడు మన అదృష్టంకొద్దీ పంటలు బాగా పండినవి. మార్కెట్లు జరిగి, ధాన్యంకూడా ఇండ్లకు చేరింది. అంటురోగాలు కూడా మన గ్రామస్థులకేం బాధించలేదు. అంతా సుఖంగావున్నాం. కాని మన విద్యార్థులందరు చదువుకోసమని మన గ్రామానికి పాఠశాలలేదు. మనగ్రామం అభివృద్ధి చెందాలంటే, మనం మన విద్యార్థులందరూ చదువుకోవాలి. అందుకు ఒక మంచిపాఠశాల అవసరం. మనం మనమంతా కలిసి బడిఇల్లు కట్టుకోవాలి. మనమంతా చందాలు జేసి డబ్బు ప్రోగుచెయ్యాలి. మన మెంత విరాళం మిస్తామో అంతమొత్తాన్ని బ్లాక్ డెంలక్ మెంటు వారిస్తారు. మరి మీరంతా ఏమంటారు?"

గ్రామస్థులంతా "మీరు చెప్పినట్లే చేస్తాం" అన్నారు. మనమటి రోజు నుండి భీమయ్యగారూ, మరికొందరు గ్రామస్థులూ కలిసి విరాళాలు వసూలు చేస్తున్నారు. ఎవరికి తోచినంత డబ్బు వారు యిస్తున్నారు.

ఆ గ్రామానికి చివర ఒక చిన్న గుడిసెలో ఒక స్త్రీ - తన పిల్లలతో నివసిస్తూంది. ఆమె విధవరాలు. ఆమె పేరు వెంకాయమ్మ. ఒక్క పెంటు పొలంకూడా లేదామెకు. వేరే ఆస్తిపాస్తులూ లేవు. కడుపేదరాలు ఇతరుల పొలాలలో పనిచాటులుచేసి, వారిచ్చిన కూలి డబ్బులతో తనవలనుకు పిల్లలూ, తానూ జీవిస్తున్నారు. పిల్లలకు తండ్రి లేనిలోటు తీర్చటానికి ఆమె ప్రతి నిముషం కష్టపడుతున్నది.

ఒకరోజు గ్రామ పెద్ద భీమయ్యగారు మరి యిద్దరులు బడికై విరాళాలు ప్రోగుచేస్తూ వెంకాయమ్మ గుడిసె వద్దకు చేరుకున్నారు. వాకిట్లో నిల్చుకున్నారు. వెంకాయమ్మ పిల్లలుఆకలితో అలమటిస్తూ, గుడిసెలో కుమిలిపోతూన్నారు.

కోడితో మేల్కొన్న వెంకాయమ్మ పొలంపనికి వెళ్ళి, ఎర్రటి ఎండలో తిరిగి వచ్చింది.

"అమ్మా! ఆకలేస్తుంది" అంటూ పిల్లలు చుట్టూముగి కూర్చుకున్నారు.

గుడిసె కిటికీలో దాచిన "అటుకులు" తీసి పిల్లలకు తలా కొంచెం పెట్టింది. పిల్లలు అమ్మ పెట్టిన అటుకులు పరమానందంగా తిని, మిగతా ఖాళీ కడుపులు నీళ్ళతో నింపుకున్నారు.

ఇంతలో "వెంకాయమ్మా! భీమయ్యగారు పిలుస్తున్నారు"అంటూ వచ్చాడు గ్రామనౌకరు. వెంకాయమ్మకు ఆశ్చర్యమైంది. "భీమయ్యగారికి తనతో నేం పని! అయినా పెద్దలు పిలిచినపుడు వెళ్ళక తప్పదు" అనుకుంటూ వామె. చిరిగిన బట్టను సర్దుకుని బయలుదేరి వెళ్ళింది గ్రామ పెద్దల ముందు తలవంచి నిలబడింది.

"వెంకాయమ్మా! మన గ్రామానికి బడియిల్లు కట్టబోతున్నాం. తలాకొంత చందా యిచ్చాయి. మరి నీ వేమిస్తావ్?" అన్నాడు పెద్దలు.

"బాబూ నేను దిక్కులేనిదాన్ని. కడుపులకష్టంపై నేనూ, పిల్లలు బ్రతుకుతున్నాం. నేనేం ఇవ్వగలను" అంటూ కన్నీరు పెట్టింది వెంకాయమ్మ.

"వెంకాయమ్మా! నీవిషయం నాకు తెలుసు. నీవేమీ యివ్వనక్కరలేదు. వెళ్ళిరా" అన్నాడు భీమయ్య.

వెంకాయమ్మకు అభిమానం ముంచుకొచ్చింది. ఇందరు పెద్దలు తన్ను అడిగినప్పుడు, ఏమీ యివ్వకుండా వెళ్ళటం బాగాలే దామెకు.

ఆనాటి కూలిడబ్బులు జేబులోనుండి తీసి, సరిగ్గా రూపాయి. "ఇదిగోండి బాబూ యీ రాటిగా కూలి డబ్బులు. యీ రూపాయి, నే నిచ్చేబడిందనా" అని భీమయ్యకు తిరిగి లోపలికి వెళ్ళింది. భీమయ్యగారు ఆమె ధార్మికత్వానికి, త్యాగబుద్ధికి ఆశ్చర్యపోయారు.

"పరోపకారి పని పంచిలో చేసే యాట పాటలు పంచికి వెళ్ళి, ఎర్రటి ఎండలో తిరిగి వచ్చింది.

"అమ్మా! ఆకలేస్తుంది" అంటూ పిల్లలు చుట్టూముగి కూర్చుకున్నారు.

గుడిసెక